
# చిరంజీవి సుద్దముక్క

స్వరాజ్యం రామకృష్ణ



విశ్వనాథం మాస్టారి క్లాసులో అంతవరకు నిశ్శబ్దంగానూ, కుతూహలంగానూ పాఠం వింటూన్న పిల్లలో ఒక్కసారిగా కలకలం రేగింది. పాఠం వైపున్న దృష్టి టిఫిన్ డబ్బాల మీదకు మళ్లిందేమో - వెనుక బల్లల్లోంచి చిన్న చిన్న చప్పుళ్లు వినవచ్చాయి. అప్పటికే సమయానికి తగినట్లు ఆ పీరియడ్‌లో చెప్పవలసిన పాఠం ముగింపుకు రావటంతో విశ్వనాథం గారు కూడా అలవాటు ప్రకారం సహజమైన నవ్వుతో "ఇంటర్వెల్ అయిందిగా. ఇవాల్టికి ఇక్కడికి ఆపేద్దాం. ఏ ఏ ప్రశ్నలకు జవాబులు వ్రాసుకురావాలో గుర్తుంచుకొని, అందరూ రేపటి క్లాసులో చూపించాలి" అంటూ చేతిలోని పుస్తకాన్ని మూసి టేబిలు మీద పెట్టేరో లేదో... టిఫిన్ డబ్బాలు, నీళ్ల సీసాలతో కేరింత లేస్తూ బిలబిల పరుగులు తీశా రా పసివాళ్లు.

స్టాఫ్ రూమ్‌కు వెళ్లటానికి ఉపక్రమిస్తూన్న మాస్టారి చుట్టూ ఐదారు చేతులు ఆశగా ముందుకు సాగాయి. "మాస్టారూ! నా కండీ ఇవాళ నాకే ఇవ్వాలి" అని ఒక రంటే - "నా కిస్తానని నిన్ననే చెప్పారు మాస్టారూ" అని మరొకరు. "బడి నుంచి వచ్చేటప్పుడు తెస్తానని మా చెల్లాయికి చెప్పానండీ" అని ఇం కొకరు. అందరికీ చిరునవ్వే సమాధానం కాగా - "ఆగండర్రా! ఇదుగో ఇవాళ్టికి ఇది సూర్యానికి" అంటూ సూర్యం చేతుల్లో ఉంచారు.

సంతోషంతో చేతి కందిన సుద్దముక్కతో గంతు లేశాడు సూర్యం. అంత ఆనందంలోనూ 'రే పొ అదృష్టం తమది కావచ్చు' ననే ఆశతోనూ సూర్యాన్ని అనుసరించారు తక్కిన పిల్ల లందరూ.

పిల్లలు! అల్పసంతోషులు. స్వచ్ఛంగా, హాయిగా నవ్వ గలిగే బంగారు బాల్యం మనిషి జీవితా ని కో మహా వరం! అరిగిపోయిన చిన్న సుద్దముక్క కోసం ఎంత ఆరాటం! ఏమి ఆనందం! సుద్దముక్కకూ - పిల్లలకూ మధ్య నున్నది ఏనాటి అనుబంధమో! తిరిగిరాని బాల్యాన్ని ఆ అనుభూతుల స్మరణ వెన్ను తట్టి లేపినట్టు చేసింది. తనూ చిన్నప్పుడు ఇలాగే సుద్దముక్కల కోసం ఎంత ఆరాట పడేవాడు? మూడో క్లాసు దాటినంత వరకూ సుద్దముక్కల్ని తినేసేవాడు కూడా! ఆ అలవాటు మానిపించాలని అమ్మా, నాన్నా చుట్టాలూ ఎంత ప్రయత్నించే వారో! సుద్దముక్కలు తింటే - బల్ల జబ్బు వస్తుందని వాళ్ల భయం. ఆ అలవాటు మాన్పించిన సుందరం మాస్టారు ఇప్పటికీ గుర్తే!

ఓ రోజు తన్నొక్కడినీ స్టాఫ్ రూంలోకి పిలిచి - "ఒరే విశ్వం! నీకు సుద్దముక్కలంటే ఇష్టం కదరా! మరి నాకూ ఇష్టమే! మాంచి రుచిగా ఉంటాయట కదా! నాక్కూ తినాలనే ఉంటుందిరా! కాని... ప్చ్! తినలేనురా!" అన్నారు.

కోప్పడ్డానికో, కొట్టడానికో మాస్టారు పిలిచి ఉంటారని వచ్చ భయమంతా పోయి, ఆయన దగ్గర ఎంతో చనువు ఏర్పడిం దా క్షణంలో. వెంటనే - "మీ అమ్మా వాళ్లూ కూడా కోప్పడతారా సార్! పోనీ నే నిస్తా! ఇక్క డెవరూ లేరుగా! తినేయండి." ఏదో రహస్యం చెప్పినట్టుగా చెప్తూ

నిక్కరు జేబులోంచి చిన్న చిన్న సుద్దముక్కల అరచేతిని ముందుకు చాచాను.

"ఎవరూ ఏమీ అనకపోయినా, ఒరే! సుద్దముక్కలు ఏం చేస్తాయిరా? అక్షరాలు రాస్తాయి, పాఠాలు నేర్పిస్తాయి. మనం వాటినే తినేస్తే - మన బుర్రల్లో ఉండాల్సిన చదువు... మన కడుపులోకే వెళ్లిపోతే... మరి ఎలా జ్ఞానం వస్తుందిరా మనకి! విద్య జీవితా ని కో అర్థాన్నిస్తుంది. మనిషి మంచి, చెడులను గుర్తించి, సక్రమ మార్గంలో నడవటానికి దీపంలా దారి చూపించి - అజ్ఞానపు చీకటిలోంచి

వివేకమనే వెలుగులోకి తీనుకుపోతుంది. వివేకమే మనిషిని ఉన్నతస్థాయికి తీనుకుపోతుంది. అందుకే - నే నెప్పుడూ నుద్దముక్కల్ని తిననే తినను" అన్నారు నుందరం మాస్టారు.

జ్ఞానం, అజ్ఞానం, వివేకం లాంటి పదాలు అన్నీ కొత్తగానూ, అర్థంకానివిగానూ అనిపించినా, ఏవో చాలా నంగతులు తెలిసిపోయినట్టూ, నుందరం మాస్టారు ఉన్నత శిఖరాల మీద ఉండి నందేహాలను తీర్చే మహా పురుషుడైనట్టూ అనిపించింది. ఆయన పట్ల గౌరవం, నుద్దముక్కలు తింటే విలువైన విద్యా ధనాన్ని పోగొట్టుకోవలసి వస్తుందనే భయం, కలిసి ఆ క్షణం నుండి నుద్దముక్కలు తినాలనే ధ్యాసే లేకుండా చేశాయి. కాని, నుద్దముక్క మీద ఉండే మోజు మాత్రం వదల్లేదు. ప్రతిరోజూ మాస్టారు క్లానులో పాఠం చెప్పటం పూర్తయిా అవగానే ఆ అరిగిపోయిన చిన్న నుద్దముక్కను దక్కించుకోవటం కోనం అర్రులు చాచేవాడిని.

హైస్కూలు చదువు పూర్తయ్యే వరకు ప్రతి పీరియడ్‌లోనూ, స్టాఫ్ రూం నుండి నుద్దముక్క డస్టరు తెచ్చి మాస్టర్లకు అందించే పని చేయటానికి పోటీ పడేవాడిని. ఎన్నెన్నో పాఠాలను నల్లబల్ల మీద వ్రాసి, అరిగి తరిగిన నుద్దముక్కల్ని సేకరించటం ఒక ఆనక్తికరమైన హాబీగా తయారయింది కూడా.

"తాను మండుతూ, తన బ్రతుకు చుట్టూ అంధకారాన్నే నింపుకున్నా అందరికీ వెలుగును పంచి ఇచ్చే దీపపు వెలుగును బాహ్య నేత్రాలతో వీక్షించగలం. కాని, విద్యార్థులలో విజ్ఞాన జ్యోతులు వెలిగించి, వారిలో పుష్కలంగా జ్ఞాన నంపత్తిని నింపి అజ్ఞానాంధకారాన్ని తొలగించటానికే తన జీవిత నర్వస్వాన్ని నమర్పించే నుద్దముక్క అందించే ఉజ్వల జ్యోతి అఖండమైనది. బాహ్య నేత్రాల దృష్టి కందని దివ్యమహిమలు కలిగిన అమరజ్యోతి" అనే అభిప్రాయం హైస్కూలు ఆవరణలోనే ధ్రువపడింది.

ఇప్పటికీ మరపు రాని ఓ రోజు.... అయిదో తరగతిలో పొట్టి నిక్కరులో - చొక్కాతో ముక్కు తుడుచుకొనే అలవాటయినాపోని అమాయకత్వంలో ఓ రోజు....

క్లా నయ్యాక, మాస్టా రిచ్చిన నా నుద్దముక్కని తెలీకుండా కాజేశారు వానూ, గిరీను! బల్ల కిందా, బెంచీ కిందా, డస్కులోనూ, నంచీలోనూ వెతుక్కుంటూ ఉంటే గునగునలు పోతున్నారు వాళ్లిద్దరూ! అయా క్లాస్ రూం తుడిచేదాకా ఆగి, అప్పటికే నా నుద్దముక్క దొరక్కపోవటంతో 'ఇవాల్టికి ఇంతేలే' అనుకొని బస్‌స్టాప్ చేరాను. బస్సింకా రాలేదో లేక న న్నేడిపించటానికే ఆగారో కాని, వాను, గిరీ అక్కడే ఉన్నారు. నే నిలా వాళ్ల దగ్గర చేరానో లేదో ఒకరి కొకరు కళ్లతోనే సౌజ్ఞలు చేనుకున్నారు.

వాను చేతిలో నున్న నా నుద్దముక్కను రోడ్డు మధ్యగా విసిరేశాడు. ఒక్కసారిగా నా గుండె ఆగినంత పనయింది. ఏ బస్సో, లారీనో వచ్చి మట్టేస్తే? అదే వాళ్లతో అని వాళ్ళపై కోపగించుకున్నాను. వాళ్ళేమో మరింత ఆట పట్టించటం ప్రారంభించారు.

"అదుగోన్రేయ్ వానూ! ఆ సిమెంటు లారీ జయ్యయ్యని వస్తోంది చూడు."

"హాయ్ గిరీ! ఆ నల్లకారు మట్టటం ఖాయం!"

"అరెరే ఆ ఆటో డ్రైవరు కాస్త ఇటుగా నడిపి ఉంటే... బలేగా ఉంది. కదూ!"

ఇలా ఇద్దరి కిద్దరూ కామెంట్స్ చేస్తుంటే.... గబాల్న వెళ్లి ఆ నుద్దముక్కను తోసి అక్కున చేర్చుకోవాలనే తపాతపా! అరక్షణం ఖాళీ లేకుండా తిరిగే ట్రాఫిక్ మీద విపరీతమైన కోపం వచ్చింది.

ఎప్పుడూ ఇంతలా ఆలోచించలేదు గాని... ఈ పట్టణాల్లో పెరుగుతూన్న జనం, వాహనాల శబ్దాలు, అవి వదిలే పెట్రోలు, డీజిలు పొగలు, దుమ్ము, ధూళి ఇవన్నీ దేశంలోని దారిద్ర్యానికి, కాలుష్యానికి నిర్వచనాలే కదా! అన లేమిటీ ఈ పరుగుల బ్రతుకులు? యాంత్రిక జీవనాల్లో దూరాలు దగ్గరవుతున్నాయేమో గాని, మనుషులు, మమతలు మాత్రం చెప్పలేనంత దూరాలకు పోతున్నాయి.

వెంట్రుక వాసిలో తప్పిపోతున్న ఒక్కొక్క వాహన చక్రమూ, నాకు మహోపకారం చేసిన పుణ్యమూర్తి లాగ కన్పిస్తే - మరుక్షణంలో దూసుకు వస్తున్న శకటం నా మనసులో వేయి ఫిరంగులు పేల్చుతున్నట్టు అనిపించసాగింది. ఇక ఆందోళనను ఆపుకోలేక, అరలిప్త కాలంలో రోడ్డు చేరి... నుద్దముక్కను అందుకున్నాను!

ఆ తర్వాత ఏమయిందో! కళ్లు తెరచి చూచే నరికి నా చుట్టూ జనం - నా వైపే జాలిగా అదోలా చూస్తున్నారు. అంతవరకు నడన్ బ్రేక్‌తో ఆగిన ఎన్నో వాహనాలు - పొగలు క్రక్కుతూ, పోరు పెడుతూ, ఒక్కసారి బయల్దేరటాని కుద్యమించాయి! నా రెక్క పట్టుకు లాగినాయ నెవరో.... ఆ రోజు త నో గొప్ప ఘనకార్యం చేసినట్టు ఏవేవో కబుర్లు అడిగిన వాళ్లకూ, అడగని వాళ్లకూ చెప్తున్నాడు.

"బస్సొచ్చిం దాకానైనా స్థిరంగా నిలబడలేని వాళ్లు రేపొద్దుట బ్రతుకులో నుస్థిరత నెలా ఏర్పరచుకుంటారండీ! అందుకే మనకు ఏ రూటు బన్సు కావాలని బస్‌స్టాప్‌లో నించుంటామో, ఆ బస్సే మన ఓర్మికి పరీక్ష పెడ్తూంటుంది." బస్‌స్టాపుల్లో నించొని నించొని, ఆ అనుభవాలతో జుట్టు పండించుకున్న ఓ పెద్ద మనిషి అన్న మాటలు ఇప్పటికీ గుర్తే!

అంతవరకు ఆట పట్టిస్తున్న వాను, గిరీ ఆప్యాయంగా నా భుజాల మీద చేతులేశారు. "సారీ రా! ను వ్వే చిరంజీవివి! నీ నుద్దము క్కే చిరంజీవి!" అన్నారు వాళ్లు." నా నుద్దముక్క చిరంజీవే కాదు! అమరజీవి కూడా!" అనుకున్నాను.

"మాస్టారూ! లంచ్‌కి టైం అయినా స్టాఫ్‌రూంకే రాకుండా ఒంటరిగా ఏం చేస్తున్నా రిక్కడ?" అన్న నహోపాధ్యాయుడు ప్రవీణ్ రాకతో గతం నుండి వర్తమానంలోకి వచ్చి, తన నహజమైన చిరునవ్వు నవ్వేశారు విశ్వనాథం మాస్టారు.



## లాలూ చాలీసా

ఈమధ్య పాట్నా నడివీథుల్లో రెండు కవితా నంకలనాలు వేడివేడి కట్లెట్‌ల్లా అమ్ముడుపోయాయి. అవేంటంటే -

లాలూ చాలీసా

లాలూ పచాసా.

హనుమాన్ చాలీసా స్టైల్లో ద్విపదల్లా తయారైన ఈ పుస్తకాలు లల్లూ గారి శత్రువులను, మిత్రులను ఒకేలా ఆనందింపజేస్తున్నాయి. లాలూ చాలీసాలో అతన్ని దళితులపాలిట దైవంలా వర్ణించారు.

లాలూ 'పచాసా'ల్లో అయితే ఆయన్ను దుమ్మెత్తి పోశారు. ఆయన వైఫల్యా లన్నింటినీ వ్యంగ్యంగా తూర్పారబట్టారు. అందుకే 'చాలీసా'లను ధైర్యంగా, దర్జాగా నడి రోడ్ల మీద అమ్ముతుంటే, 'పచాసా'లను అమ్మేవారేమో నందుల్లో దాక్కొని అమ్ముతున్నార్ట లాలూ గారి పోలీసులకు భయపడి. అందులో ఇలాంటి కవిత లున్నాయట

మంత్రి మండలి అతి విస్తారం
రాష్ట్ర జనాభా అతి నిస్సారం
నమాజ్‌వాది జనతా హత్యా నీదే
ఆ తర్వాత తలకొరివీ నీదే
జె.పి. [జయప్రకాష్ నారాయణ్] పాలిట ఆషాఢభూతీ నీవు
మోనగించడంలో న భూతో న భవిష్యతీ!
హరిజనులను ఉద్ధరిస్తానన్నావు
కుచ్చుల టోపీ ఇంచక్కా పెట్టేశావు!

'లాలూ పచాసా'లో ఇలాంటి కవితలు చదివి అందరూ ఆ అజ్ఞాత కవి గారి వ్యంగ్యాత్మక హాస్యానికి జేజేలు చెప్తున్నార్ట.

ఇంతకీ పబ్లిషర్ పే రేమిటో తెలుసా?

ఉల్లూ దాస్ గార్దభ్‌ధామ్.